జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 30 | జులై | 2025 ◆ పేజీలు : 4



# పువ్వాడ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్దిదారులు వేగవంతం చేయాలి...
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎంత వేగంగా ఇల్లు పూర్తి చేస్తే, అంతే వేగంగా ప్రతివారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు జమ
- అర్హులందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

2 లో...




- డ్యూటీ సమయంలో విధులకు సకాలంలో హాజరు కావాలి
- ఆగస్టు 1 నుంచి ఆస్పత్రిలో పని చేసే ప్రతి సిబ్బందికి బయోమెట్రిక్ విధానం అమలు
- జిల్లాలో మరో డెంగ్యూ కేసు మరణం సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలి
- ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి
- కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

## వైద్యప్రమాణాలలో ఖమ్మం జిల్లాను
# ఆదర్శంగా తీర్చిదిద్దాలి
### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి మంగళవారం వైద్య శాఖ అధికారుల తో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత నెల రోజులలో క్షేత్ర స్థాయి తనిఖీల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న సిబ్బంది సేవల వినియోగం మరింత ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గమనించామని అన్నారు. ఆగస్టు 1 నుంచి ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ లో నమోదు కావాలని, 3 రోజులలో సిబ్బంది రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్యూటీ సమయంలో గైర్హాజరు కావడం ఎట్టి పరిస్థితుల్లో సహించమని అన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులకు సకాలంలో హాజరు కావాలని అన్నారు. వైద్య శాఖలో డిప్యూటేషన్ ఆసుపత్రి అవసరాల కోసం మాత్రమే ఉండాలని, వైద్యులు, సిబ్బంది సౌలభ్యం కోసం డిప్యూటేషన్ చేయడానికి వీలు లేదని, ప్రస్తుతం ఉన్న డిప్యూటేషన్ కేసులను కూడా రివ్యూ చేయాలని కలెక్టర్ డి.ఎం.హెచ్.ఓకు

మిగతా 2 లో...



## వనమహోత్సవంలో ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు
### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి రఘునాథపాలెం మండలంలో అనువైన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్
- బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి పటిష్ట కార్యాచరణ
- వనమహోత్సవం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి...

**రఘునాథపాలెం ప్రజాజ్యోతి:** భావి తరాలకు పచ్చదనం ఇచ్చే మొక్కలు పెంచే వన మహోత్సవం కార్య క్రమం విజయవంతానికి అధికా రులు సమన్వయంతో పని చేయా లని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రఘునాథపాలెం మండ లం జింకల తండా గుట్ట వద్ద వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు కోసం మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి

మిగతా 2 లో...


## డెంగ్యూ నిర్మూలన దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.



- డెంగ్యూ ప్రభావిత ప్రాంతాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ

**తిరుమలాయపాలెం, జూలై 29, ప్రజాజ్యోతి:** డెంగ్యూ నిర్మూలన దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మంగళవారం ఉదయం

మిగతా 2 లో...



## ఏటీసి కోర్సుల గురించి విస్తృత ప్రచారం కల్పించాలి
### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

- పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన పూర్తి చేసి ప్రతిపాదనలు పంపాలి
- ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలి
- జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ తప్ప నిసరిగా ఏర్పాటు చేయాలి
- తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఐటిఐ, ఏటిసి సెంటర్ లలో ఉన్న కోర్సుల గురించి జిల్లాలో విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అన్నారు.ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మంగళవారం ఐటిఐ ప్రవేశాలు,అక్షరాస్యత,పారిశుద్ధ్య నిర్వహణ,పెట్రోలు పంపు ఏర్పాటు,తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

మిగతా 2 లో...

## పువ్వాడ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** పువ్వాడ నగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్ధిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారును కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరపు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఇవో దీక్షా రైనా, రఘునాథపాలెం తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో అశోక్ కుమార్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు



(మొదటి పేజీ తరువాయి...)

పలు సూచనలు చేశారు. గుర్తించిన స్థలంను ఎర్రమట్టితో చదునుచేసి మంత్రులతో విఐపి మెగా ప్లాంటేషన్ లో మొక్కలు నాటే కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం క్రింద బ్లాక్ ప్లాంటేషన్ కొరకు జిల్లాలో గుర్తించిన స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, మంత్రి వర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళికా ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలో అందుబాటులో ఎన్ని ఎత్తైన మొక్కలు ఉన్నాయి, బయట నుంచి ఎన్ని తెప్పించుకోవాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని అన్నారు. నాటిన మొక్కలకు రెగ్యులర్ గా నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఎంపీడివో అశోక్ కుమార్ , అటవీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి...)

స్పష్టమైన ఆదేశా లు జారీ చేశారు.వైద్య అధికారులుగా ఆసుపత్రి పరిపాలన బాధ్యత కూడా పకడ్బందీగా పర్యవేక్షిం చా లని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.ఎం పని తీరు,ఫీవర్ సర్వే, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ వంటి పలు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ కోరారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించి రికార్డులను హెచ్.ఎం.ఐ.ఎస్ పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సబ్ సెంటర్ అధికారుల పరిధిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి కాకుండా చూడాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో అవసరమైన మేర వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. ప్రతి పీ.హెచ్.సి పరిధి లో లక్ష్యాలు నిర్దేశించుకొని నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. డెంగ్యూ కేసులను తక్కువ చేసి చూపించే అవసరం లేదని, మనం ఎన్ని డెంగ్యూ కేసులు గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తే అంత బాగా పని చేసినట్లుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు.ఔట్ పేషెంట్ వచ్చే ప్రతి ఫీవర్ కేసు రోగికు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన కేసులలో చికిత్స అందించడంతో పాటు పరిసర ప్రాంతాల పారిశుద్ధ్య పనులు జరిగేలా చూడాలని అన్నారు.డెంగ్యూ కేసులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని,రక్త కణాలు ఎలాఉంటున్నాయో పరిశీలించాలని అన్నారు. మన విధులలో చూపెట్టె చిన్న నిర్లక్ష్యం కారణంగా ఒక కుటుంబం సభ్యులను కోల్పోయే ప్రమాదం ఉంటుందని, అధికారులు సిబ్బంది అంతా అప్రమత్తతో విధులు నిర్వహించాలని అన్నారు.ఖమ్మం జనరల్ ఆసుపత్రికి అధికంగా రోగులు వస్తున్నారంటే క్షేత్ర స్థాయిలో పి.హెచ్.సి. పని తీరు సరిగ్గా ఉండటం లేదని అర్థం వస్తుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. వద్ద అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు 20 శాతం బఫర్ స్టాక్ తో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పి.హెచ్.సి. లలో మరమ్మత్తు గురైన సి.బి.పి, ఇతర యంత్రాలను వారం రోజులలో బాగు చేయాలని కలెక్టర్ బయో మెడికల్ ఇంజనీర్ ను ఆదేశించారు.ప్రతి పి.హెచ్.సి.పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యపెంచేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఒక పి.హెచ్.సి పరిధిలో అత్యధికంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగితే మరో చోట అధికంగా ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవాలు పెరుగుతున్నాయని, దీనికి గల కారణాలను కలెక్టర్ పి.హెచ్.సి వారిగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ఉంటే ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలోకి వెళ్లరని , ఆ నమ్మకం కలిగేలా మన పని తీరు ఉండాలని అన్నారు.ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ నుంచి ప్రసవం వరకు గర్భిణీ మహిళలను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.సి.రిజిస్ట్రేషన్ లక్ష్యాలను 100 శాతం తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి వైద్య అధికారి ఏ.ఎన్.సి.రిజిస్ట్రేషన్ పై శ్రద్ధ పెట్టాలని, ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని అన్నారు.స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో జీరో ప్రసవాలు జరగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రసవాలు చేసేందుకు అవసరమైన అన్ని పరికరాలను,సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం తరుపున సహాకారం అందిస్తామని అన్నారు.అధికంగా ప్రసవాలు జరిగే 5 పి.హెచ్.సి. లను ఎంపిక చేసి వాటిని 24 గంటల పి.హెచ్.సి. గా మార్చేందుకు ప్రపోజల్స్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు.ప్రపంచంలో డయాబెటిస్ క్యాపిటల్ భారత దేశం ఉందని అన్నారు.ఎన్.సి.డి.సర్వే ను అధికారులు సీరియస్ గా పరిగణించాలని అన్నారు.ఎన్.సి.డి. సర్వే లో ముందుగానే మధుమేహం, బీపీ లను గుర్తిస్తేఅవసరమైన చికిత్స అందిస్తే క్రిటికల్ కేసులు తగ్గిపోతా యని అన్నారు.ప్రస్తుతం సబ్ సెంటర్ లో ప్రాథమికంగా టీబీ నిర్ధారణ పరీక్షలు జరగాలని అన్నారు.జిల్లాలో గుర్తించిన వల్నరబుల్ జనాభాకు వ్యాధి లక్షణాలు ఉంటే ఫైనల్ నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. టిబి ముక్త్ భారత్ లక్ష్యం దిశగా పని చేయాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఆస్పత్రి వద్ద అందు బాటులో ఉన్న వ్యాధి నిర్ధారణ పరీక్షా కిట్లు, ఇంకా అవసరమైన కిట్ల వివరాలతో ప్రతిపాదనలు అందించా లని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లకు డిప్యూటేషన్ రద్దుచేసి ఒరిజినల్ పోస్టింగ్ ప్రదేశాలు పని చేసేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి,జెడ్పీ డిప్యూటీ సి ఈ ఓ నాగపద్మజ, ఆసుపత్రి సూపరింటెండెంట్ లు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నిర్మూలన దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

(మొదటి పేజీ తరువాయి...)

తిరుమలాయపాలెం మండలంలో డెంగ్యూ ప్రభావిత ప్రాంతాలైన చంద్రూతండా, మహ్మదాపురం, సుబ్లేడు గ్రామాలను అదనపు కలెక్టర్ శ్రీజ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పలు సూచనలు జారీ చేశారు. చంద్రూతండా గ్రామంలో డెంగ్యూ కేసులు నమోదు అయిన ప్రదేశాల్లో ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, గ్రామపంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలలని, డెంగ్యూ కేసులు నమోదు అయిన ఇండ్లలో మీరు నిల్వ ఉండకుండా చేయాలి, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి, గ్రామంలో పెద్దలను, యువత ను టీమ్ గా ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అనంతరం మహ్మదాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో వసతులు, పిల్లల ఆరోగ్యం పై ఆరా తీశారు, పాఠశాలలో డ్రైనేజీ సమస్య కొరకు ఇంకుడు గుంత మంజూరు చేయాలని యం.పి.డి.ఓ. కు ఆదేశించారు, సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్, ఫార్మసిని సందర్శించి స్టాక్ వివరములను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఏ.యన్.యం, ఆశా వర్కర్ల వద్ద ర్యాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటు లో ఉండాలని, జ్వర తీవ్రత ఉంటే సి.హెచ్.సి. లేదా జిల్లా ఆసుపత్రికి తరలించాలి, మురుగు కాలువలో థీమొఫాస్ స్ప్రే చేయాలి, ప్రతి గ్రామపంచాయతీలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి టి.రాంబాబు, జిల్లా వైద్యాధికారి వి.సుబ్బారావు, యం.పి.డి.ఓ. యస్.కె. సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి. సూర్యనారాయణ, పి.హెచ్.సి. డాక్టర్ వసుంధర, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏటీసి కోర్సుల గురించి విస్తృత ప్రచారం కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి...)

డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో బి.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్ ప్రతినిధులతో కలిసి గుర్తించిన స్థలాలను పరిశీలించి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అనుకూలంగా ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఖమ్మం జిల్లాలో ఏదులాపురం,రఘునాథపాలెం,మధిర, సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలం తహసీల్దార్ల సమన్వయంతో ఎంపిక చేయాలని అన్నారు. ప్లాంట్ నిర్మాణానికి గల అవకాశాలపై రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఐటిఐ, ఏటిసి కేంద్రాలలో మొత్తం 255 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు.జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలను కవర్ చేస్తూ ఐటిఐ,ఏటిసి కోర్సుల పట్ల యువతకు అవగాహన కల్పించాలని, వీటికి జెడ్పీ సీఈఓ,మున్సిపల్ కమీషనర్ పూర్తి సహకారం అందించాలని అన్నారు.ఐటిఐ, ఏటీసీ సెంటర్ లో అందుబాటులో ఉన్న కోర్సులు,సీట్ల గురించి చిన్న, చిన్న వీడియోలు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని అన్నారు.ఇంటర్ డ్రాప్ ఔట్ విద్యార్థుల వివరాలను సేకరించి,వారికి ఐటిఐ, ఏటీసీ కోర్సుల గురించి వివరించి వారికి ఆసక్తి కల్గిన కోర్సులో జాయిన్ చేయాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో అక్షరాస్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల పరిధిలో చదవడం,రాయడం రాని వారిని గుర్తించాలని అదనపు కలెక్టర్ అదనపు డి.ఆర్.డి.ఓ. ను ఆదేశించారు.అక్షరాస్యత పెంచడం పై రిసోర్స్ పర్సన్ కు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన 10వ తరగతి పాస్ కాని ప్రజలకు అవగాహన కల్పించి ఆగస్టు 5 వరకు ఓపెన్ స్కూల్ లో జాయిన్ చేయాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివృద్ధి పనులను చేసామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎక్కడైనా టాయిలెట్ మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్ మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులకు మున్సిపాలిటీల ద్వారా అవసరమైన ప్రతిపాదనలు ఆగస్టు 10 లోపు అందించాలని అన్నారు.మున్సిపాలిటీలలో ఉన్న జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేని పక్షంలో 5 కంప్యూటర్ లతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సుల వివరాలు,అందుబాటు లో ఉన్న సీట్లపై మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ద్వారా ప్రచారం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు,ఆర్డీఓ నరసింహా రావు,అడిషనల్ డిఆర్డీవో జయశ్రీ,ఖమ్మం మున్సిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్,మునిసిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే పనిలో మోడీ సర్కార్

- కార్పొరేట్ శక్తులకు తలగ్గిన మోడీ.
- వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం పోరాడాలి.
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర రావు




**పాలేరు ఆర్సీ జూలై 29 ప్రజాజ్యోతి:** కార్పొరేట్ శక్తులకు తలొగ్గిన మోడీ భారతదేశంలో వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే పనిలో పడ్డారని, వ్యవసాయ కార్మిక రంగ శక్తులన్నీ ఐక్య పోరాటాలు నిర్వహించి ,మోడీ సర్కార్ తీసుకునే వ్యవసాయ వ్యతిరేక చర్యలను తిప్పి కొట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మ ంగ ళ వార ం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారతదేశంలో చిన్న, సన్నకారు రైతులు,వ్యవసాయ కార్మికులు, వ్యవసాయ కూలీలు సుమారు 80 శాతం పైగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశ అభివృద్ధిలో ఈ రంగాల ప్రజలే కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి అభివృద్ధి కోరుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉండాలని, కానీ అందుకు భిన్నంగా దేశంలో 80% పైగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు ,స్వదేశీ పెట్టుబడిదారులకు వ్యవసాయ రంగాన్ని అప్పచెప్పే పనిలో మోడీ సర్కార్ నిమగ్నమై ఉందని, ఈ చర్యలను ఐక్య పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు .గతంలో కూడా మోడీ సర్కార్ 3 నల్ల చట్టాలను తీసుకొస్తే రైతులు ఐక్య పోరాటం నిర్వహించి ఆ నల్ల చట్టాలను తిప్పి కొట్టారని గుర్తు చేశారు. మళ్లీ తిరిగి అదే చట్టాలను దొడ్డి దారిన తీసుకొచ్చే పనిలో కేద్ర ప్రభుత్వం ఉందని, ఆ నల్ల చట్టాలు రూపు దాల్చితే దేశంలో వ్యవసాయ రంగం నాశనం అవుతుందని హెచ్చరించారు.

### ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్ర

**ఎర్ర శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు**

11 సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడుస్తూ ప్రతి బడ్జెట్లో కోతలు విధిస్తూ పేద ప్రజలకు పని లేకుండా చేస్తున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉపాధి హామీ చట్టాన్నిలేకుండా చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని, ఇప్పటికే పశ్చిమ బెంగాల్లో ఉపాధి పథకాన్ని రద్దు చేశారని తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించేందుకు సంఘాలకు అతీతంగా ఉపాధి కార్మికులందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.

మండల అధ్యక్ష కార్యదర్శులుగా తోటకూరి రాజశేఖర్, చిట్టూరి వెంకటేశ్వర్లు.. ఏకగ్రీవ ఎన్నిక..

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల అధ్యక్ష కార్య దర్శులుగా తోటకూరి రాజశేఖర్, చిట్టూరి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు మరో 14 మంది మండల కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మహాసభలకు ముందుగా సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి సంఘం జెండాను ఎగు రవేశారు. చిట్టూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్య నారాయణ, సంఘం డివిజన్ నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు పొన్నెకంటి సంగయ్య, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థానిక,సంస్థాగత ఎన్నికల రివ్యూలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ క్యాంపు కార్యాలయంలో టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక,సంస్థాగత ఎన్నికల రివ్యూ సమావేశంలో ముఖ్య అతిథిగా మీనాక్షి నటరాజన్ లతో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.ఈ కార్యక్రమంలో వీరితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పొదెం వీరయ్య,ఏ ఐ సి సి కార్యదర్శి ఇంచార్జి విశ్వనాథ్ ,సి డబ్ల్యూ సి శాశ్వత ఆహ్వానితులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి చల్లా వంశీచంద్ రెడ్డి,పార్లమెంట్ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మాజి శాసనమండలి సభ్యులు,మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వరరావు టి పి సి సి ప్రధాన కార్యదర్శులు పాలేరు,ఖమ్మం, మధిర,వైరా,సత్తుపల్లి నియోజక వర్గాల ఇంచార్జిలు చక్కిలం రాజేశ్వరరావు, దైదా రవీందర్, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి దయానంద్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ సూర్యకుమారి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న 28 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

- ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2360మొబైల్ ఫోన్లను రికవరీ
- అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక పోగొట్టుకున్న28 మొబైల్ ఫోన్లను (CEIR) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు.పోగొట్టుకున్న చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు ఎనిమిది లక్షల విలువ గల 28 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు.ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే మొబైల్ ఫోన్లు7121 పోగొట్టుకున్నట్లు సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2360 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు.సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఎస్సై సత్యనారాయణ,టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అభినందించారు.

## బీజేపీ అధ్యక్షులు రామచంద్రరావుకు స్వాగతం పలికిన చల్లా నాగులు..





**తల్లాడ, జులై 29 (ప్రజా జ్యోతి న్యూస్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ చంద్రరావు మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం నుండి భద్రాచలం రాములోరిని దర్శించుకునేందుకు వెళ్తున్న ఆయన తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయనకు ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు స్వాగతం పలికి శాలువాలు పూలమాలలతో సన్మానించారు . ఈ సందర్భంగా రింగ్ రోడ్డు సెంటర్లో ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్న మాజీ ప్రధాని వాజ్పేయి విగ్రహ నిర్మాణం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలలింగేశ్వరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, ప్రధాన కార్యదర్శిలు రాయల రమేష్, పెరిక కిరణ్, నాయకులు పులి వెంకటేశ్వరరావు, మల్లేడి వెంకటేశ్వరరావు, యద్దనపూడి శ్రీనివాసరావు, గొల్లమందల నరేష్, చౌడా నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## సల్లంగా చూడు నాగమ్మ



**పాలేరు ఆర్సీ, జూలై 29 ప్రజాజ్యోతి:** నాగపంచమి వేడుకలు కూసుమంచి మండలంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు పుట్టల వద్దకు తరలివెళ్లి పాలు, నైవేద్యం సమర్పించి భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చు కున్నారు. కూసుమంచి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ గణ పేశ్వరాలయంలో బంగారు పుట్టలో భక్తులు ఉదయమే స్వామి, అమ్మ వార్లకు పంచా మృతాభిషేకాలు, కుంకు మార్చనలు నిర్వహించారు. జంట నాగులకు భక్తులు జలాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించి మహామంగళ హారతులు,విశేష పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఒకరికొకరు పసుపు కుంకుమలు అందజేసుకున్నారు. పుట్ట చుట్టూ నూరు దారం చుట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం ఉపవాస దీక్షలో ఉన్న మహిళలు కంకణాలు ధరించారు. మండలం నుంచి పెద్ద సంఖ్యలో వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి నోము చీర అమ్మవారికి సమర్పించారు. ఆలయ అర్చకులు శేషగిరి శర్మ, ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు రంగ బాలాజీ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## నేడు నేలకొండపల్లి ఏఎంసీ యార్డులో రేషన్ కార్డుల పంపిణీ

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**పాలేరు ఆర్సీ జూలై29 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమ లుచేస్తున్న రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఈనెల 30న (బుధవారం) నేలకొండపల్లి మండలం ఏఎంసీ యార్డులో మధ్యాహ్నం 03గంటలకు నిర్వహించనున్నారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజ రుకానున్నారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కావున మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రేషన్ కార్డు లబ్ధిదా రులందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## హెచ్ టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

- సూపరిండెంటింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక వినియోగదారుల హెచ్ టి.11 KV , 33 KV ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్.ఇనుగుర్తి శ్రీనివాసాచారి స్పష్టం చేశారు . హెచ్ టి. 11 KV ,33 KV, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరుకు మరింత సరళీకృతం చేయడానికి హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఇందులో భాగంగా 11 KV వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి.ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 KV వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి.ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు.ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు టీజీఎన్ పీడీసీఎల్ పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో హెచ్ టి దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్నతర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ (UID) ఉత్పన్నమవుతుంది . అలా వచ్చిన కొత్త దరఖాస్తులు టీజీ ఎన్ పీడీసీఎల్ యొక్క సంబంధిత సర్కిల్‌లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ ఏ డి ఈ కమర్షియల్ అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారు.దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11KV , 33 KV ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని ,ఏడిఈ కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లొకేషన్‌ను సందర్శిస్తారు. 33 KV మరియు ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు.33KV ఆ పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్‌లైన్‌లో సంబంధిత సి ఇ కమర్షియల్, ఆర్ సి ఏ టీజీ ట్రాన్సకో హైదరాబాద్ కి ఫీజిబిలిటీ కోసం పంపించబడుతుంది .11KV వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటె రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయబడుతుంది. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే,రెండు రోజులలోపు ఆ సూచనలు వినియోగదారునికి ఎస్ఎంఎస్ రూపేణా పంపబడుతుంది. అలాగే 33, కె.వి . ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు.సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరిత గతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు . దీని వలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని,వినియోగదారులకు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు .

## రోడ్డును ధ్వంసం చేస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేయాలి..



**తల్లాడ, జులై 29 (ప్రజా జ్యోతి న్యూస్):** కోట్లాది రూపాయలతో నిర్మించిన రోడ్డు ట్రాక్టర్ల హిల్స్ లతో ధ్వంసం అయిపోతుంది. తల్లాడ కేతినేని థియేటర్ నుండి అన్నారుగూడెం వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మించారు. ఖరీఫ్ పంటలు సాగు చేస్తున్న రైతులు తమ పొలాలను దుక్కులు దున్నుకునేందుకు ట్రాక్టర్లతో పనులు చేయించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు హిల్స్ లను రోడ్డుపై నడపకుండా వేరే ట్రాక్టర్ సహాయంతో తీసుకుపోవాల్సి ఉండగా అలా కాకుండా హిల్సులను రోడ్డుపై తీసుకెళ్తున్నారు. దీంతో కోట్లాది రూపాయలుతో నిర్మించిన రోడ్డు పాడవుతుంది. చట్ట ప్రకారం హిల్స్ లను రోడ్లపై నడిపితే జరిమానా కేసులు నమోదు చేస్తారన్న విషయం తెలిసి కూడా కొందరు అత్యుత్సాహంతో వాహనాలను నడుపుతున్నారు. హిల్స్ లతో వెళ్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, ట్రాక్టర్లను సీజ్ చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ఇసుక అక్రమ రవాణా : లారీ సీజ్, ఇద్దరు అరెస్ట్

**కల్లూరు, జూలై 29 (ప్రజా జ్యోతి):** కల్లూరు మండలం చెన్నూరు శివారులో మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి,ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా పర్మిషన్ లేకుండా తీసుకువస్తున్న ఇసుక టిప్పర్ లారీని పట్టుకున్నారు.టిప్పర్‌లో సుమారు 30 టన్నుల ఇసుక ఉండగా,దీనిని పోలీసులు సీజ్ చేశారు.ఈ కేసులో డ్రైవర్ తిరుపతి గోపి మరియు లారీ యజమాని రాయల నరసింహారావును అరెస్ట్ చేశారు. ఎస్ఐ హరిత కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఆమె తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగు తో రైతులకు అధిక లాభాలు

- ఖమ్మం జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్



**తిరుమల పాలెం, జూలై 29, ప్రజాజ్యోతి :** ఆయిల్ పామ్ సాగు తో రైతులకు అధిక లాభాలు పొందవచ్చని, ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఖమ్మం జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ తెలిపారు. మంగళవారం తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలోని రైతు దొండేటి నిర్మల్ రావు,రావూరి హారిక,రావూరి రాజుకు సంబంధించిన ఆయిల్ పామ్ తోటను సందర్శించి, రైతు తన 11 ఎకరాలలో 39 టన్నుల దిగుబడి సాధించినారని, ఇది కేవలం 3 సంవత్సరాల తోటలో సాధించిన దిగుబడి అని రైతులను అభినందిచారు. ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని, కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని, చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని, మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. పంట ధరను రాష్ట్ర ప్రభుత్వమే ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల నుంచి నూనె రికవరీ పర్సంటేజ్ ప్రకారం నిర్ణయిస్తుందని అన్నారు. ప్రభుత్వం 193 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున ఇస్తుంది. ఆయిల్ పామ్ పంటకు ఎస్సీ, ఎస్టి లకు 100 శాతం, బీసీ లకు, చిన్న సన్న కారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా, ఆయిల్ పామ్ మొక్కలకు, తోట నిర్వహణ ఖర్చులకు నాలుగు సంవత్సరాల వరకు డ్రిప్ ఇరిగేషన్ కు, ఒక ఎకరానికి 50,918 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి అపర్ణ, గోద్రెజ్ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ బత్తుల లక్ష్మణరావు, రైతు దొండేటి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## మా భూములు ఎవరు ఆక్రమించుకోలేదు: ఈసం లక్ష్మి



**కారేపల్లి, జూలై 29, ప్రజా జ్యోతి :** మా భూములు ఎవరు ఆక్రమించుకోలేదని సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామానికి చెందిన ఈ సం లక్ష్మి భర్త నాగయ్య మంగళవారం సింగరేణి ఎమ్మార్వో ఏ. రమేష్ కు లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలో గల పోలంపల్లి గ్రామంలో మాకు వంశం పారపర్యంగా వచ్చినటువంటి 8 ఎకరాల భూమి 179 సర్వే నంబర్లో కలదు. ఇట్టి భూమి మా స్వాధీనంలోనే ఉన్నది. ఈ భూమిని ఎవరు ఆక్రమించుకోలేదు. ఈ విషయమై మండల రెవెన్యూ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేశామని ఆమె పేర్కొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూలై29(ప్రజా జ్యోతి).** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినారు. ఆమె వెంట యువ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డిలు ఉన్నారు.

## 285 గ్రాముల గంజాయి, ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ స్వాధీనం

- ఇద్దరు నిందితులు అరెస్ట్

**సత్తుపల్లి జూలై29(ప్రజాజ్యోతి):** కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని బైపాస్ కాకర్లపల్లి లో పెద్దమ్మ గుడి దగ్గర వాహన తనిఖీలు సీఐ టి.హరి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ క్రమంలో కాకర్లపల్లి నుంచి సత్తుపల్లి వైపు ద్విచక్ర వాహనం వస్తూ పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని పట్టుకొని పరిశీలించగా షేక్ మస్తాన్,(కాకర్లపల్లి) పాండ్ల చెన్నారావు (బేతుపల్లి) సంబంధించిన వారుగా,వారి వద్ద 285 గ్రాముల గంజాయి, గంజాయి తాగే మట్టి గొట్టం, ఒక ద్విచక్ర వాహనం, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వీరు ఒరిస్సా రాష్ట్రం మోటు గ్రామంలో ఒక కేజీ గంజాయి రు.. 6వేలు రూపాయలకు కొనుగోలు చేసేవారని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. వాహన తనిఖీల్లో ఎస్ ఐ ప్రదీప్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఒక పలక... ఒక బలపం.. ఒక పుస్తకం.. కార్యక్రమానికి వెల్లు వెత్తుతున్న దాతలు




**సత్తుపల్లి ఆర్ సి. జూలై29(ప్రజా జ్యోతి):** కల్లూరు స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన దామాల వర ప్రసాద రావు (స్కూల్ అసిస్టెంట్ ) బయాలజీ యర్రబోయినపల్లి) రాజకుమారి (అంగన్వాడీ టీచర్)లు స్ఫూర్తి ఫౌండేషన్ పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం కార్యక్రమానికి స్పందించి తమ వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విద్యార్థులకు అందించమని 50 నోట్ బుక్స్, 50 పెన్నులు, ను ఈరోజు ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుకు అందించడం జరిగింది. ఒక ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి పలక,బలపం, పుస్తకం కొనడానికి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బంది స్వయంగా చూసి సహృదయంతో స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ఒక మంచి కార్యక్రమానికి సహాయం చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన దామల వరప్రసాద్ రాజకుమారి దంపతులకు కుటుంబ సభ్యులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ ప్రతినిధి వరకా రామారావు వాలంటీర్స్ కృతజ్ఞతలు తెలిపారు.

## మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడుతో సమావేశమైన ...ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూలై29(ప్రజా జ్యోతి) :**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో సత్తుపల్లి శాసన సభ్యురాలు, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మట్టారాగమయి దయానంద్ మంగళవారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కమిటీల నియామకం గురించి, భద్రాచలం కాంగ్రెస్ కమిటీలగురించి, నియోజకవర్గాల్లోని కార్యక్రమాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.